శుక్రవారం హనుమకొండలో ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, అడ్వర్టైజ్‌మెంట్ ఏజీఎంలు రాజిరెడ్డి, రాములు తదితరులు, ప్రాపర్టీ షోలో స్టాళ్ల వద్ద ప్రజల సందడి

స్థిరాస్తి కొనుగోళ్లకు గొప్ప అవకాశం

- హనుమకొండలో 'నమస్తేతెలంగాణ, తెలంగాణ టుడే' ప్రాపర్టీ షో
- వరంగల్ మేయర్ సుధారాణి చేతుల మీదుగా ప్రారంభం
- పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బ్యాంకుల స్టాళ్ల ఏర్పాటు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2: ప్రజల సొంతింటి కలను సాకారం చేసేందుకు తరచుగా స్థిరాస్తి ప్రదర్శనలు నిర్వహిస్తున్న 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' పత్రికలు తాజాగా మరో ప్రాపర్టీ షోకు తెర లేపాయి. హనుమకొండలోని కాకతీయ హరిత హోటల్‌లో రెండ్రోజులపాటు కొనసాగే ఈ ప్రదర్శనను వరంగల్ మేయర్ గుండు సుధారాణి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, సొంత ఇంటిని సమకూర్చుకోవాలని ఎదురు చూస్తున్నవారికి ఈ ప్రాపర్టీ షో గొప్ప వేదిక అని అన్నారు. వివిధ రియల్ ఎస్టేట్ సంస్థల వెంచర్లు, ఇండ్లు, స్థలాలతోపాటు బ్యాంకు రుణాల గురించి తెలుసుకుని సులభంగా స్థిరాస్తులను కొనుగోలు చేసేందుకు ఈ ప్రదర్శనలోని స్టాళ్లు చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. స్థిరాస్తి కొనుగోళ్లపై ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' ప్రాపర్టీ షోలు ఎంతో దోహదపడుతున్నాయని డీఆర్డీవో శ్రీనివాస్ ప్రశంసించారు. కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్ కుమార్, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు, టీజీవో ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ అన్నమనేని జగన్మోహన్‌రావు, ఏవీ ఇన్‌ఫ్రాకాన్ సీఎండీ గోగుల లక్ష్మీ విజయ్‌కుమార్, బిల్లా ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి, ఎస్‌బీ డీజీఎం వివేక్ జైస్వాల్, ఎస్ఎన్ కన్‌స్ట్రక్షన్స్ ఎండీ ఎంఎస్ఎన్ మూర్తి, నేచర్ స్ప్రింగ్స్ సైట్ ఇంజినీర్ నాగరాజు, డీసీసీబీ సీఈవో మహ్మద్ వజీర్ సుల్తాన్, హరిహర పూర్ణోదయ బిల్డర్ కే ఉమాపతి, టీంలైన్ ఎకోసిటీ డైరెక్టర్ పాశం రమణారెడ్డి, డీసీసీబీ ఏజీఎం రాజశేఖర్, నమస్తే తెలంగాణ బ్రాంచ్ మేనేజర్ పందిళ్ల అశోక్ కుమార్, ఎడిషన్ ఇన్‌చార్జి కనపర్తి రమేశ్, బ్యూరో ఇన్‌చార్జి పిన్నింటి గోపాల్, అడ్వర్టైజ్‌మెంట్ ఏజీఎంలు రాజిరెడ్డి, రాములు, డిప్యూటీ మేనేజర్ అప్పని సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకం పోకడ

చలి వణుకు

	కనిష్ఠం	గరిష్ఠం
రంగారెడ్డి	13.3°c	34.4°c
ఆదిలాబాద్	13.5°c	36.3°c
మెదక్	16.3°c	33.4°c
కరీంనగర్	19.0°c	32.0°c
ఖమ్మం	19.0°c	33.0°c
నల్లగొండ	19.4°c	34.7°c
నిజామాబాద్	19.9°c	33.9°c
హైదరాబాద్	20.0°c	32.4°c
మహబూబ్‌నగర్	20.1°c	33.9°c
వరంగల్	21.0°c	31.0°c

भारत सरकार
जल शक्ति मंत्रालय
जल संसाधन, नदी विकास और गंगा संरक्षण विभाग
कृष्णा नदी प्रबंधन बोर्ड
५ वी मंजिल, जलसौधा
एररम मंजिल, हैदराबाद -५०० ०८२

Government of India
Ministry of Jal Shakti
Dept. of Water Resources,
River Development & Ganga Rejuvenation
Krishna River Management Board
5th Floor, Jalasoudha, Errum Manzil
Hyderabad – 500 082

F.No.03/01/2022/KRMB/ 152 Dt. 02.02.2024

Sub: KRMB- Summary Record of Discussions of the Meeting held on 01.02.2024 regarding handing over of all the 15 prioritised components/outlets to NSP and Srisailam to KRMB.
Ref: T.O. F. No 03/01/2022/KRMB/118, dt.30.01.2024

Summary Record of discussions of the meeting taken by Chairman Krishna River Management Board on 1st February 2024

A meeting was held in the Chamber of Chairman, KRMB on 01.02.2024 in pursuance of the decision taken in the meeting by Secretary, DoWR, RD&RG on 17.01.2024 at Delhi regarding handing over of all 15 prioritized components/ outlets of the Nagarjuna Sagar Dam & Srisailam Dam to Krishna River Management Board (KRMB). The list of participants is appended as **Annexure-I**

At the outset Chairman welcomed the participants and the following points emerged after deliberations in the meeting:

1. The Engineer-in-Chief (General), Government of Telangana informed that, the Government of Telangana has requested Ministry of Jal shakti to issue a corrigendum to the minutes of the meeting dated 17.01.2024 vide their letter No.8179/ISWR/2023 dated 27.01.2024. The copy of the letter was also given to the Chairman, KRMB during the meeting (copy of the letter is appended at **Annexure-II**).
2. The Engineer-in-Chief (irrigation), Government of Andhra Pradesh informed that, they are ready to hand over all the outlets under their control to KRMB provided the Government of Telangana State also hands over all the outlets under Telangana's control to KRMB. However, the Engineer-in-Chief (General), Government of Telangana stated that, they have to take concurrence of the Government as the permission for handing over outlets of TS Power Houses need to be obtained from the TS GENCO/ Government of Telangana.
3. When all the outlets are handed over to KRMB, these will be under the control of KRMB and will be manned by the staff from both the States in equal proportion. This staff will report to KRMB, though their salary and other benefits will be paid by respective State Governments.
4. Both the State Governments will work out actual realistic requirements of Man Power for all the 15 outlets and submit the details of the same to KRMB within a

కేఆర్ఎంబీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో.. ఔట్‌లెట్లన్నీ కేఆర్ఎంబీకి అప్పగించితే.. వాటిని కేఆర్ఎంబీ నియంత్రిస్తుందని, ఇరు రాష్ట్రాల సిబ్బంది సమాన సంఖ్యలో వాటికి కాపలా ఉంటారని, సిబ్బంది కూడా కేఆర్ఎంబీకి జవాబుదారీగా ఉంటారని, వేతనాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని నిర్ణయించారు

ప్రాజెక్టుల అప్పగింతపై తడబాటు

- కేఆర్ఎంబీ చూసుకొంటుందన్న ఈఎన్సీ మురళీధర్
- మీడియాకు ముఖం చాటేసిన ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ
- పత్రికల్లో తప్పుడు కథనాలని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారును సమర్థించేందుకు ఆపసోపాలు
- గత ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు యత్నం
- ఏదీ స్పష్టంగా చెప్పకుండా దాటవేత

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత అంశంపై మీడియా ముఖంగా బదులిచ్చేందుకు ఇరిగేషన్‌శాఖ సెక్రటరీ రాహుల్‌బొజ్జా ముఖం చాటేశారు. విలేకరుల సమావేశముంటుందని ఆహ్వానించి, తుదకు అదేమీ లేకుండానే ప్రెస్‌నోట్ మాత్రం రిలీజ్ చేశారు. ప్రాజెక్టులను అప్పగించామని వస్తున్న వార్తలు అవాస్తమని చెబుతూనే, గతంలోనే ఇలాంటి ప్రతిపాదనలు జరిగాయని ఉటంకిస్తూ సమర్థించుకునే యత్నం చేశారు తప్ప అసలు బోర్డుకు అప్పగించారా? లేదా? అనే ప్రశ్నలకు సూటిగా బదులివ్వలేదు. గత 9 ఏండ్లుగా కేంద్రం ఎదుట తెలంగాణ పెడుతున్న డిమాండ్లనే మరోసారి ఆ ప్రకటనలో ఏకరువు పెట్టారు.

పత్రికలే తప్పుగా ప్రచురించాయి: రాహుల్‌బొజ్జా

ప్రాజెక్టుల అప్పగింత అంశంపై జనవరి 17వ కేంద్ర జల్‌శక్తిశాఖ సమావేశానికి కొనసాగింపుగా గురువారం కేఆర్ఎంబీ సమావేశాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా విద్యుత్తు ప్రాజెక్టులు మినహా మిగతా కృష్ణా ప్రాజెక్టులు, ఔట్‌లెట్లను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు తెలంగాణ సర్కారు అంగీకారం తెలిపింది. ఇదే విషయాన్ని ఈఎన్సీ మురళీధర్ పత్రికాముఖంగా వెల్లడించారు. అయితే అదంతా అవాస్తమని తాజాగా ఇరిగేషన్‌శాఖ సెక్రటరీ రాహుల్‌బొజ్జా కొట్టిపారేశారు. శుక్రవారం ఆయన విడుదలచేసిన ప్రకటనలో కేఆర్ఎంబీ సమావేశ వివరాలను పత్రికలే తప్పుగా ప్రచురించాయని, ఆ ప్రచారాన్ని ఖండిస్తున్నామని, తెలంగాణ ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీలు వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. కేఆర్ఎంబీ చైర్మన్ అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో తెలంగాణ తరపున ఈఎన్సీ మురళీధర్ హాజరై ప్రాజెక్టుల అప్పగింతకు ప్రభుత్వం పెట్టిన పలు ముందస్తు షరతులను వివరించారని పేర్కొన్నారు. నీటి పంపిణీ 50:50 నిష్పత్తిలో జరగాలని, బేసిన్ ప్రాంతాల అవసరాలకే ప్రాధాన్యనివ్వాలని, శ్రీశైలం ఎండీడీఎల్ 830 అడుగులే ఉండాలని, ప్లానింగ్ కమిషన్ నిర్దేశించిన విధంగా నాగార్జునసాగర్ జలాశయానికి విద్యుత్తు ఉత్పత్తి ద్వారా 264 టీఎంసీల నీటిని తరలించాలని, పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్‌ని 34 టీఎంసీలకే కట్టడి చేయాలని, తాగునీటి కోసం వినియోగించే నీటిలో 20 శాతాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకోవాలని, ఒక వాటర్ ఇయర్‌లో దాచుకున్న నీటిని తర్వాతి వాటర్ ఇయర్‌లో వాడుకోవడానికి అనుమతించాలని, ఆయా అంశాలను అపెక్స్ కౌన్సిల్‌కు నివేదించాలని 17వ బోర్డు మీటింగ్‌లో తెలంగాణ విజ్ఞప్తి చేసిందని కేఆర్ఎంబీకి తెలిపారని రాహుల్ బొజ్జా వెల్లడించారు. విద్యుత్తు కేంద్రాలు మినహా మిగతా 10 ఔట్‌లెట్స్‌ను అప్పగించేందుకు ప్రభుత్వం అనుమతి పొందాల్సిన ఉంటుందని బోర్డుకు ఈఎన్సీ తెలిపారని చెప్పారు. 10 ఔట్‌లెట్స్ ద్వారా త్రిసభ్య కమిటీ నిర్ణయించిన మేరకు నీటి విడుదల, నీటి నిర్వాహణ మాత్రమే కేఆర్ఎంబీ బాధ్యత, డ్యామ్‌ల నిర్వాహణ ఆయా రాష్ట్రాల పరిధిలోనే ఉంటుందని బోర్డుకు స్పష్టం చేశారని, అవే అంశాలను పత్రికలకు సైతం ఈఎన్సీ స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు. లేఖలోని అంశాలకు, ఈఎన్సీ పత్రికలకు వివరించిన అంశాలకు మధ్య ఏ వైరుధ్యం లేదని, అయినా కూడా ప్రభుత్వం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి ధారాదత్తం చేసిందని, తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టిందని తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 17 న ఢిల్లీలో జరిగిన సమావేశం, 19న కేంద్ర మంత్రిత్వశాఖ జారీ చేసిన మినిట్స్‌పై కూడా ఇలాగే ప్రచురించాయని తప్పుబట్టారు. ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ ప్రతినిధులు అంగీకరించలేదని, చర్చల వివరాలను ప్రభుత్వానికి విన్నవించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని మాత్రమే చెప్పామని పేర్కొన్నారు.

మీడియాతో మాట్లాడేందుకు నిరాకరణ

ఇదే అంశంపై మీడియాతో నేరుగా మాట్లాడేందుకు రాహుల్‌బొజ్జా నిరాకరించడం గమనార్హం. వాస్తవంగా ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్‌బొజ్జా పత్రికా సమావేశముంటుందని ఇరిగేషన్ కార్యాలయం నుంచి మీడియాకు సమాచారం అందించింది. దీంతో మీడియా ప్రతినిధులందరూ ఎర్రమంజిల్‌లోని జలసౌధకు వెళ్లారు. అయితే టీవీ చానళ్ల ముందు మాట్లాడేందుకు, ఫొటోలు తీసేందుకు రాహుల్‌బొజ్జా నిరాకరించారు. అవేవీ లేకుండానే రిపోర్టర్లతో నేరుగా కొద్దిసేపు మాట్లాడారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించారా? లేదా? అనే విషయాన్ని సూటిగా చెప్పాలని పాత్రికేయులు పలుమార్లు అడిగినా ఆయన నేరుగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. మినిట్స్‌ను తప్పుగా నమోదు చేశారని కేంద్రానికి లేఖ రాశామని ఏకరువు పెట్టారు తప్ప ఎలాంటి స్పష్టతనివ్వలేదు. ఉద్యోగులను బోర్డుకు అప్పగించడమంటే ప్రాజెక్టులను అప్పగించినట్టే కదా? అని ప్రశ్నించినా బదులివ్వలేదు. కేంద్ర ప్రభుత్వం బోర్డుల పరిధిని నిర్దేశిస్తూ గెజిట్‌ను జారీ చేసిన తర్వాత ఇరు రాష్ట్రాలకు చెందిన కామన్ ప్రాజెక్టులను మాత్రమే కేఆర్ఎంబీకి అప్పగిస్తామని గత ప్రభుత్వమే సూత్రప్రాయంగా అంగీకరించిందని, అవసరమైన రూ.200 కోట్ల సీడ్ మనీని కేఆర్ఎంబీకి చెల్లించడం కోసం 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిందని వెల్లడించడం కొసమెరుపు. ఇదే విషయమైన నాటి ప్రభుత్వ నిర్ణయం మేరకే ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టులను అప్పగించిందా? అని ప్రశ్నించగా రాహుల్‌బొజ్జా జవాబివ్వలేదు. ఇవే అంశాలను మీడియా ఎదుటనే చెప్పాలని కోరినా అందుకు నిరాకరించడంతోపాటు, ఈఎన్సీ మురళీధర్ వివరిస్తారని చెప్పి వెళ్లిపోయారు. అటు తరువాత ప్రెస్‌నోట్ విడుదల చేశారు.

ఇక్కడ ఏమార్చి.. ఢిల్లీలో రాసిచ్చి

మొదటిపేజీ తరువాయి...

పాల్గొన్న తెలంగాణ ఈఎన్సీ అందజేశారు.

- తెలంగాణ ప్రభుత్వం తన పరిధిలోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించినట్టయితే తాము సైతం తమ పరిధిలోని ప్రాజెక్టులను అప్పగిస్తామని ఏపీ ఈఎన్సీ వెల్లడించారు.
- కేఆర్ఎంబీకి అప్పగించాల్సిన 15 ఔట్‌లెట్లలో విద్యుత్తు ప్రాజెక్టుల ఔట్‌లెట్స్ అప్పగింతకు మాత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జెన్‌కో అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని తెలంగాణ ఈఎన్సీ వెల్లడించారు.
- ప్రాజెక్టులు బోర్డు పరిధిలోనే ఉంటాయి. నిర్వహణ కోసం ఇరు రాష్ట్రాలు సమాన నిష్పత్తిలో ఉద్యోగులను కేటాయించాలి. వారి జీతభత్యాలను ఆయా రాష్ట్రాలే చెల్లించాల్సి ఉంటుంది.
- 15 ఔట్‌లెట్స్‌పై ఎంతమంది ఉద్యోగులు అవసరమవుతారనేది ఇరు రాష్ట్రాలు కచ్చితమైన అంచనా వేసి ఆ వివరాలను వారం రోజుల్లో బోర్డుకు అందజేయాలి.
- ఔట్‌లెట్లన్నీ కేఆర్ఎంబీ నియంత్రణలోనే ఉంటాయి. వాటి మెయింటనెన్స్ పనులు ప్రస్తుతం మాదిరిగానే ఆయా రాష్ట్రాలే నిర్వహించాల్సి ఉంటుంది.
- నీటి వాటాల కేటాయింపు, విడుదల, నియంత్రణ, పర్యవేక్షణ పూర్తి బాధ్యత త్రీమెన్ కమిటీదే.
- 15 ఔట్‌లెట్లను బోర్డు పరిధిలో నిర్వహించేందుకు ఎక్కువ మొత్తంలో నిధులు అవసరం. ఇరు రాష్ట్రాలు నిధులను క్రమం తప్పకుండా విడుదల చేయాలి. అందుకు సంబంధించిన పూర్తి ప్రణాళికను రూపొందించాలి.
- కేఆర్ఎంబీ అనుమతి ఉంటేనే ఇరురాష్ట్రాల అధికారులను డ్యామ్ సైట్‌పైకి, ఇతర మెయింటనెన్స్ పనుల నిర్వాహణకు నాగార్జునసాగర్ డ్యామ్‌పై ఉన్న సీఆర్పీఎఫ్ బలగాలు అనుమతిస్తాయి.

'ఆసరా' కోసం ఆందోళన

మొదటిపేజీ తరువాయి...

గ్రామ పంచాయతీ భవనం ఎదుట మహబూబ్‌నగర్-హైదరాబాద్-యాద్గీర్ ప్రధాన రహదారిపై పింఛన్‌దారులు బైఠాయించారు. దీంతో గంటపాటు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకొని సంబంధిత పోస్టల్ అధికారులకు సమాచారం అందించారు. పింఛన్లు అందిస్తామని పోస్టల్ అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. నారాయణపేట ఎంపీడీవో వెంకయ్య సైతం గ్రామానికి చేరుకుని కారణాలను తెలుసుకున్నారు.

10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్?

మొదటిపేజీ తరువాయి...

నిర్వహించాలి? తదితర అంశాలపై చర్చించనున్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 8 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. గవర్నర్ ప్రసంగంతో సభను ప్రారంభించి, 9న ధన్యవాద తీర్మానంపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలిసింది. 10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. ఒకరోజు గడువు ఇచ్చి 12 నుంచి 5 రోజులపాటు వరుసగా సమావేశాలు నిర్వహించాలని, బడ్జెట్‌పై చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

ప్రాజెక్టులు అప్పగించలె.. కానీ బోర్డే చూస్తది!

- కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై సర్కారు వింత వాదన
- అప్పగించినట్టుగా మరోసారి చెప్పకనే చెప్పిన ప్రభుత్వం
- 10 ఔట్‌లెట్లపై రెండు రాష్ట్రాల విధులు
- బోర్డు అజమాయిషీలోనే ప్రాజెక్టులు
- నీటి విడుదలపై త్రీమెన్ కమిటీదేనిర్ణయం
- 66:34 నిష్పత్తిలోనే జలాల వినియోగం

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి 15 ఔట్‌లెట్లను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించడంపై రాష్ట్ర ప్రభుత్వం విచిత్ర వాదన చేస్తున్నది. ఒక వైపు ప్రాజెక్టులను అప్పగించలేదంటూనే, మరోవైపు ప్రాజెక్టుల నిర్వహణ మొత్తం ఇకపై బోర్డు పర్యవేక్షణలోనే కొనసాగుతుందని చెప్తున్నది. నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ శుక్రవారం జలసౌధలో మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్టుల ఔట్‌లెట్లను అప్పగించేందుకు అంగీకరించినట్టు స్పష్టంగా చెప్పారు. జనవరి 17న ఇరు రాష్ట్రాలతో కేంద్ర జల్‌శక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులతోపాటు మొత్తం 15 ఔట్‌లెట్లను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. అందుకు ఏపీతోపాటు తెలంగాణ ప్రభుత్వం సైతం అంగీకారం తెలిపింది. తదుపరి చర్యల కోసం గురువారం నిర్వహించిన సమావేశంలోనూ తెలంగాణ ప్రభుత్వం ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించిందని మురళీధర్ వెల్లడించారు. తాజాగా ప్రాజెక్టులను అప్పగించలేదంటూ మాట మార్చారు.

అప్పగించలె.. కానీ బోర్డే చూస్తది

మీడియాలో వచ్చిన విధంగా ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకోలేదని, అయినప్పటికీ 17నాటి సమావేశం మినిట్స్‌లో తప్పుగా రికార్డు చేశారని మురళీధర్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే కేంద్రానికి లేఖ రాశామని, బోర్డు సమావేశంలో ఇదే విషయాన్ని తెలిపామని వెల్లడించారు.

ట్రిబ్యునల్ అవార్డు ఖరారయ్యేవరకూ ఇరు రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో జలాలను వినియోగించుకోవడం తదితర అంశాలపై కేంద్ర జల్‌శక్తిశాఖకు లేఖ రాసి కేఆర్ఎంబీకి అందించామని వివరించారు. అయితే విద్యుత్తు ప్రాజెక్టులు మినహా మిగతా 10 ప్రాజెక్టుల ఔట్‌లెట్ల నిర్వహణ బాధ్యతను పూర్తిగా బోర్డే చూసుకుంటుందని వెల్లడించారు.

బోర్డు పరిధిలోనే రాష్ట్రాల ఉద్యోగులు

గతంలో మాదిరిగా త్రీమెన్ కమిటీనే నీటి వాటాల నిర్ధారణ, విడుదలను పర్యవేక్షిస్తుందని, అందుకు ఇరు రాష్ట్రాల నుంచి అధికారులను కేటాయించాల్సి ఉంటుందని మురళీధర్ తెలిపారు. జీతభత్యాలు తదితర సాంకేతిక అంశాలు ఇంకా ఫైనల్ కావాల్సి ఉన్నదని, ఉద్యోగులు సైతం బోర్డు పరిధిలోనే కొనసాగుతారని వెల్లడించారు. దీంతో ప్రాజెక్టులను బోర్డు చేతిలో పెట్టినట్టుగా పరోక్షంగా అంగీకరించారు. కేఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ, ఏపీ, తెలంగాణ ఈఎన్సీలతో కూడిన త్రీమెన్ కమిటీనే తాగు, సాగునీటి అవసరాలకు ఇరు రాష్ట్రాల నుంచి ఇండెంట్లను తీసుకుని సాగర్, శ్రీశైలం రిజర్వాయర్లలో 66:34 నిష్పత్తిలో కేటాయిస్తున్నది. త్రీమెన్ కమిటీ సిఫారసుల మేరకు నీటి విడుదలకు బోర్డు ఉత్తర్వులను జారీ చేస్తున్నది. శ్రీశైలం రిజర్వాయర్ కంట్రోల్ ఏపీ, నాగార్జునసాగర్ రిజర్వాయర్ కంట్రోల్ తెలంగాణ పరిధిలో ఉన్నది. ఆయా రాష్ట్రాల అధికారులే త్రీమెన్ కమిటీ కేటాయింపుల మేరకు జలాలను విడుదల చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు కూడా అదేవిధానానికి అంగీకరించామని మురళీధర్ చెప్పారు. కానీ, ఇక్కడే అసలు మెలిక ఉన్నది. ప్రస్తుతం సాగర్‌డ్యామ్ కుడి కాలువను ఏపీ ఆక్రమించింది. కుడి కాలువ ఆ రాష్ట్ర పరిధిలోనే ఉన్నది. డ్యామ్‌పైన సీఆర్పీఎఫ్ బలగాల భద్రత ఏర్పాటు కావడంతోపాటు, బోర్డు అనుమతిలేనిదే ఎవరినీ అనుమతించవద్దని కేంద్ర జల్‌శక్తిశాఖ స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. సూటిగా చెప్పాలంటే సాగర్‌డ్యామ్ పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లిపోయింది. ప్రాజెక్టును తిరిగి స్వాధీనం చేసుకోవాల్సింది పోయి బోర్డు ఆధీనంలోనే ప్రాజెక్టు నిర్వహణకు తెలంగాణ అంగీకరించింది. ఇదే విషయాన్ని విలేకరులు ప్రశ్నించగా ప్రాజెక్టులను అప్పగించలేదంటూనే, మళ్లీ బోర్డే నిర్వహణ చూస్తదని తెలపడం గమనార్హం. ఇప్పటివరకు రిజర్వాయర్లు, ఔట్‌లెట్లపై ఉన్న అధికారులు ఆయా రాష్ట్రాల అజమాయిషీలోనే ఉండగా, ఇకపై వారిని బోర్డుకు అప్పగించాల్సి ఉంటుంది. అంటే బోర్డుకు ఔట్‌లెట్లను పూర్తిగా అప్పగించినట్టే.

50:50 నిష్పత్తి డిమాండ్‌కు పాతర

త్రీమెన్ కమిటీనే గతంలోమాదిరిగా నీటి వాటాలను పంపిణీ చేస్తుందని మురళీధర్ తెలిపారు. కృష్ణా జలాలకు సంబంధించి ఇరు రాష్ట్రాల మధ్య ఎలాంటి ట్రిబ్యునల్ కేటాయింపులు లేకపోవడంతో అప్పటికీ ఆయా ప్రాజెక్టుల వినియోగ సామర్థ్యం మేరకు 66:34 నిష్పత్తిలో వినియోగించుకోవాలని ఏడాది కాలపరిమితితో 2015లో ఏపీ, తెలంగాణ తాత్కాలిక ఒప్పందం చేసుకొన్నాయి. ఆ ఒప్పందాన్నే ఇప్పటివరకు పొడిగించుకుంటూ వస్తున్నాయి. ఇకపై తాత్కాలిక ఒప్పందానికి ఎంతమాత్రం అంగీకరించబోమని తెలంగాణ ప్రభుత్వం 2021-22 నీటి సంవత్సరంలో తేల్చిచెప్పింది. ట్రిబ్యునల్ కేటాయింపులు పూర్తయ్యేవరకూ కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో వినియోగించుకుంటామని నొక్కిచెప్పింది. ఈ అంశాన్ని అపెక్స్‌కౌన్సిల్‌కు రెఫర్ చేయాలని కూడా కోరింది. ఆ వాదనకు విరుద్ధంగా గతంలో మాదిరిగానే నీటి కోటాలను వినియోగించుకునేందుకు అంగీకరించామని ఈఎన్సీ మురళీధర్ వెల్లడించడం గమనార్హం. 50:50 నిష్పత్తిలో జలాల వినియోగించుకుంటామన్న తెలంగాణ డిమాండ్‌కు పాతర వేశారు. ఇదే విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా దానిపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని తెలపడం కొసమెరుపు.

ప్రాజెక్టుల అప్పగింత ప్రమాదకరం

- ఈ తెలంగాణ వ్యతిరేక చర్యను అడ్డుకుంటాం
- పార్లమెంట్‌లోనూ ఈ సమస్యను లేవనెత్తుతాం
- ఈ అంశంపై కేంద్రం పునరాలోచించాలి
- బీఆర్ఎస్ ఎంపీల స్పష్టీకరణ.. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు లేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించేందుకు అంగీకరించటంపై బీఆర్ఎస్ ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, లోక్‌సభా పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై తమకున్న అభ్యంతరాలను తెలుపుతూ మంత్రికి లేఖను అందించింది.

తెలంగాణ హక్కులకు నష్టం

ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తే తెలంగాణ ప్రజల హక్కులకు తీవ్ర నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ ఎంపీలు తెలిపారు. ఈ విషయమై పార్లమెంట్‌లో చర్చ లేవనెత్తుతామని చెప్పారు. ప్రాజెక్టుల అప్పగింతను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రిబ్యునల్‌లో విచారణ పూర్తయ్యేంత వరకు ఇరు రాష్ట్రాలకు 50:50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్‌ను కోరినట్టు నామా నాగేశ్వర్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం తెలంగాణ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉన్నదని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రొటోకాల్ ఖరారు చేయాలని, నీటి వాటాలు తేల్చాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీల నీటిని సరఫరా చేసేందుకే శ్రీశైలం ప్రాజెక్టును నిర్మించారని, ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగుల నీటిమట్టమే ఎండీడీఎల్ అని స్పష్టంచేశారు. శ్రీశైలం నుంచి 34 టీఎంసీల నీటిని మాత్రమే ఏపీ బయటి బేసిన్‌కు మళ్లించేందుకు పరిమితమై ఉండేలా చేయాలని కేంద్ర మంత్రికి ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. క్యారీఓవర్ స్టోరేజీకి అవకాశమివ్వాలని, తెలంగాణకు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా.. తదుపరి సంవత్సరంలో వాడుకునే అవకాశం ఉండాలని కోరినట్టు వివరించారు. నాగార్జునసాగర్ డ్యామ్‌పై సీఆర్పీఎఫ్ బలగాల భద్రత అవసరంలేదని కేంద్ర మంత్రికి స్పష్టం చేసినట్టు నామా తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసినవారిలో ఎంపీలు జీ రంజిత్‌రెడ్డి, బీ వెంకటేష్‌నేత, బీ లింగయ్య యాదవ్, ఆర్ సురేశ్‌రెడ్డి తదితరులున్నారు.

ఈ వేసవిలోనూ మండే ఎండలు

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నమస్తే తెలంగాణ): భూమిపైన ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిన 2023 లాగానే ఈ ఏడాది వేసవిలోనూ అత్యంత వేడిగా ఉండనున్నట్టు వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ది ప్రొవిజినల్ స్టేట్ ఆఫ్ ది గ్లోబల్ క్లైమెట్ నివేదికలో ఈ విషయం తేటతెల్లమైంది. నిరుడు వేసవిలో ఎల్‌నినో ప్రభావం మాదిరిగానే ఈ ఏడాది కూడా అవే పరిస్థితులు అలుముకున్నాయి. దీని ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ మార్పుల వల్లే సాధారణ ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకున్నట్టు తెలిపింది. గ్రీన్‌హౌస్ వాయువుల వల్ల ఈ వేసవిలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నదని, వీటి ఫలితంగా సముద్రమట్టాలు పెరుగుతాయని తెలిపింది. ఈనెల చివరివారంలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది. మార్చి 20 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అధికారులు తెలిపారు.